14న జాతీయ లోక్‌అదాలత్

ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కనకదుర్గ

మాట్లాడుతున్న ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కనకదుర్గ

వినాయక్‌నగర్, నవంబర్ 30: జాతీయ లోక్‌అదాలత్‌ను ఈ నెల 14న నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కనకదుర్గ తెలిపారు. శనివారం జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన సదస్సుకు ఆమె హాజరై మాట్లాడారు. జాతీయ లోక్‌అదాలత్‌ను జిల్లా కోర్టుతోపాటు ఆర్మూర్, బోధన్ కోర్టు ప్రాంగణాల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు, పోలీసు అధికారులు, కోర్టు సిబ్బందికి పలు సూచనలు చేశారు. న్యాయ వివాదాలను ఎదుర్కొంటున్న న్యాయార్థుల అభిమతం మేరకు సివిల్ దావాలు, రాజీపడదగిన క్రిమినల్ కేసులను రాజీపద్ధతిన పరిష్కరించి అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి, జూనియర్ సివిల్ జడ్జిలు కుష్బూ ఉపాధ్యాయ్, శ్రీనివాసరావు, చైతన్య,హరి కుమార్ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు మంథని రాజేందర్‌రెడ్డి, అదనపు డీసీపీ బస్వారెడ్డి పాల్గొన్నారు.

బాలలపై లైంగిక హింసను నిరోధిద్దాం..

బాలల పై విస్తృతమవుతున్న అన్ని రకాల హింసలను ,లైంగిక దాడులను నిరోధించాల్సిన బాధ్యత పౌర సమాజం పై ఉన్నదని నిజామాబాద్ జిల్లా పోక్సో కోర్టు న్యాయమూర్తి, అదనపు జిల్లా జడ్జి కనకదుర్గ అన్నారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని తన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. పోక్సో చట్టం విశిష్టతను వివరించారు. పోక్సో చట్టం ప్రకారం ప్రత్యేక పోక్సో కోర్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 18 ఏండ్ల లోపు బాల, బాలికలపై జరిగిన లైంగిక దాడుల కేసులను విచారిస్తాయని అన్నారు. గతంలో అమ్మాయిలకు చట్టపరమైన రక్షణ తక్కువగా ఉండేదని, పోక్సో చట్టం అమలుతో వారికి చట్టపరమైన రక్షణ పెరిగిందని వివరించారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు సంక్తీరనఎంపిక

డిచ్‌పల్లి, నవంబర్ 30: రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు మండలంలోని సుద్దపల్లి టీజీడబ్ల్యూఆర్ఎస్‌కు చెందిన సంక్తీరన ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నళిని తెలిపారు. ఆర్మూర్ మినీ స్టేడియంలో నవంబర్ 29 నుంచి డిసెంబర్ ఒకటి వరకు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పోటీల్లో సంకీర్తన పాల్గొంటుందని పేర్కొన్నారు. సంకీర్తనను వైస్‌ప్రిన్సిపాల్ స్వప్న, జూనియర్ వైస్‌ప్రిన్సిపాల్ వనిత శనివారం అభినందించారు.

కబడ్డీ క్రీడాకారిణికి సన్మానం

పోతంగల్, నవంబర్ 30 : రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో గెలుపొందిన కొడిచర్ల గ్రామానికి చెందిన క్రీడాకారిణి సాయి దివ్యను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఘనంగా సన్మానించారు. సామాజిక సేవకర్త ఎంఏ హకీం, మాజీ సర్పంచులు భీమయ్య, ఈర్వంత్, నాయకులు గణేశ్, షేరు, హెచ్ఎం సుగుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎదురెదురుగా రెండు బైకులు ఢీ..ఒకరి మృతి

పోతంగల్, నవంబర్ 30 : రెండు బైకులు ఎదురుగా ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని కల్లూర్ వద్ద శనివారం చోటు చేసుకున్నది. బిచ్కుంద మండలం వాజీద్ నగర్‌కు చెందిన సాయిలు (48) హున్సా నుంచి వాజీద్‌నగర్‌కు బైక్‌పై బయల్దేరాడు. బీర్కూర్ మండలం బరంగెడ్గి గ్రామానికి చెందిన సాయిలు పోతంగల్ వైపు వస్తుండగా కల్లూర్ వద్ద రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వాజీద్‌నగర్‌కు చెందిన సాయిలు మృతి చెందగా, బరంగెడ్గికి చెందిన సాయిలుకు తీవ్ర గాయాలయ్యాయి. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

ఎస్టీ గురుకులంలో సమస్యల తిష్ట

- అపరిశుభ్రంగా మారిన పాఠశాల ఆవరణ
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది
- సమయపాలన పాటించని టీచర్లు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

వాటర్ సంప్ వద్ద పెరిగిన పిచ్చి మొక్కలు

ఇందల్వాయి, నవంబర్ 30 : ఇందల్వాయి ఎస్టీ గురుకులంలో సమస్యలు తిష్ట వేశాయి. పాఠశాల సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించడం, విద్యాలయ ఆవరణ అపరిశుభ్రంగా మారినా పట్టించుకునే వారు కరువయ్యారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో నీటి సంపు వద్ద అపరిశుభ్రత చోటుచేసుకున్నది. వంట మనుషులు గురుకులం బయట ఉండాల్సి ఉండగా ప్రిన్సిపాల్, వార్డెన్ సహకారంతో హాస్టల్‌లోనే ఉంటున్నారు. పది రోజుల క్రితం వంటశాల సిబ్బంది మధ్యాహ్న సమయంలో కల్లు తాగుతుండగా.. ఓ విద్యార్థిని తండ్రి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని, ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించాడు. దీంతో ప్రిన్సిపాల్ అతడిని సముదాయించి పంపించినట్లు సమాచారం. ప్రిన్సిపాల్ ఇందల్వాయి హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉండాల్సి ఉండగా.. ఆమె సాయంత్రం 4 గంటలకే వెళ్లిపోవడం గమనార్హం.

సిబ్బందిలో కానరాని మార్పు

సాయంత్రం అందించాల్సిన భోజనాన్ని మధ్యాహ్నమే వండుతున్నారు. చలికాలం కావడంతో భోజనం చల్లారిపోతున్నదని, దానిని పిల్లలు తినలేకపోతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. నవంబర్ 26న డీఆర్డీవో గురుకుల పాఠశాలను సందర్శించి పలు సమస్యలపై హెచ్చరించినా సిబ్బందిలో మార్పు రావడంలేదు. పాఠశాలలో ఉండాల్సిన నర్సు స్థానికంగా ఉండకుండా బయటి నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో రాత్రివేళలో విద్యార్థులకు ఏమైనా ఆరోగ్య సమస్యలు వస్తే ఎలా అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

సరైన సౌకర్యాలు కల్పించాలి

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. ముఖ్యంగా ఇటీవల గురుకుల పాఠశాలల్లో పుడ్ పాయిజనింగ్ ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. పుడ్ పాయిజన్ వల్ల ఒక విద్యార్థి చనిపోయినా ప్రభుత్వం స్పందించక పోవడం దారుణం. కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ ముద్ర చెరిపేయాలనుకుంటున్నది. అలా కాకుండా విద్యార్థుల సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

–బాజిరెడ్డి గోవర్ధన్,
రూరల్ మాజీ ఎమ్మెల్యే

మెనూ ప్రకారం భోజనం అందించాలి

కోటగిరి(పోతంగల్)/ రుద్రూర్, నవంబర్ 30 : వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అదనపు కలెక్టర్ అంకిత్ నిర్వాహకులను ఆదేశించారు. కోటగిరి మండలంలోని కేజీబీవీ, ఎస్సీ హాస్టల్, మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల, జిల్లా పరిషత్ పాఠశాలతోపాటు రుద్రూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి, వంట గదులు, మరుగుదొడ్లు, వంటశాల, తాగునీటి సౌకర్యం, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మెనూ తప్పక పాటించాలని, నాణ్యతతో కూడిన ఆహారం అందించాలని ఆదేశించారు. వంట చేసే సిబ్బంది శుభ్రత పాటించాలని సూచించారు. కళాశాల బిల్డింగ్ సరిపోవడం లేదని మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ మోబిన్ అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అదనపు కలెక్టర్ వెంట రుద్రూర్ కస్తూర్బా ప్రత్యేకాధికారిణి శ్యామల, తహసీల్దార్లు గంగాధర్, తారాబాయి, ఎంపీడీవోలు శ్రీనివాస్ రెడ్డి, సురేశ్‌బాబు, ఎంపీవో చందర్ తదితరులు ఉన్నారు.

‘ వైషమ్యాలు సృష్టిస్తున్న కేంద్ర ప్రభుత్వం’

డిచ్‌పల్లి, నవంబర్ 30 : కేంద్ర ప్రభుత్వం ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్నదని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జెవి.చలపతి విమర్శించారు. లేనిది ఉన్నట్లు భ్రమలు కల్పిస్తూ కుల, మత, ప్రాంతీయ ఉద్రేక రాజకీయాలకు పాల్పడుతూ ఎన్నికల్లో గెలుస్తున్నదని అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాదికిపైగా సాగుతున్న మణిపూర్ అల్లర్ల సమస్యను పరిష్కరించంలో మోదీ సర్కార్ విఫలమైందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని గద్దెనెక్కిన బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినా ఉద్యోగాలు భర్తీ చేయలేదని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేస్తున్నదన్నారు. న్యూడెమోక్రసీ నాయకులు ఆకుల పాప య్య, దాసు, వేల్పూర్ భూమయ్య, సూర్యశివాజీ, గంగాధర్, సాయి నాథ్, దాసు తదితరులు పాల్గొన్నారు.

అడవులను కాపాడుకోవాలి

సిరికొండ/సారంగపూర్/చందూర్, నవంబర్ 30: అడవుల్లో నిప్పు పెట్టకుండా చూడాలని ఎఫ్ఆర్వో రవీందర్ అన్నారు. శనివారం మాచారెడ్డి రేంజ్ పరిధిలోని అటవీ సిబ్బందితో కలిసి గరిగేపాడ్, తూంపల్లి, ఎల్లపేట్, సోమార్‌పేట్, బంజేపల్లిలో పర్యటించారు. అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అడవికి నిప్పు పెట్టడం వల్ల కలిగే నష్టాలను వారికి వివరించాలని సూచించారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్కాపూర్ తండాలో మండల స్థాయి అధికారులు ‘అడవికి నిప్పు–నివారణ చర్యలు’ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. చందూ ర్ మండల కేంద్రంలోని విక్టరీ పాఠశాలలో అటవీ రక్షణపై అధికారులు విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు.

ప్రభుత్వ దవాఖానల్లో మౌలిక వసతులు కల్పించాలి

డిచ్‌పల్లి, నవంబర్ 30 : ప్రభుత్వ దవాఖానల్లో మౌలిక వసతులు కల్పించాలని పీవైఎల్ నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు సాయిబాబా డిమాండ్ చేశారు. పీవైఎల్, పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ దవాఖానలో సర్వే నిర్వహించి రోగులతో మాట్లాడారు. పీవైఎల్ నాయకురాలు సంధ్యారాణి మాట్లాడుతూ దవాఖానలో తాగునీరు అందుబాటులో లేకపోవడం, పరిశుభ్రతను పాటించకపోవడం వంటి సమస్యలున్నాయని తెలిపారు. వైద్యం కోసం వచ్చిన రోగులకు సరిపడా మందులు లేవన్నారు. కార్యక్రమంలో నాయకులు అమూల్య, రజిత, లలిత, మహేశ్, మోహన్, మురళి, నవీన్, ప్రసాద్, శ్రీను పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని నిరసన

కోటగిరి(పోతంగల్), నవంబర్ 30 : సమగ్ర శిక్ష ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ చేయడంతో పాటు పేస్కేలు అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు.ఈ మేరకు కోటగిరి మండలంలోని కేజీబీవీ పాఠశాలల వద్ద శనివారం విరామ సమయంలో నిరసన తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తున్నా ఇప్పటి వరకు హామీలు నెరవేర్చలేదన్నారు. కంప్యూటర్ ఆపరేటర్ భూపేందర్, ఎంఐఎస్ ఈర్వంత్‌రావు, మెసేంజర్ మహేశ్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సవితారాణి తదితరులు ఉన్నారు.

కొత్తగా విధుల్లోకి..

నిజామాబాద్ జిల్లాలో కొత్తగా రిక్రూట్ అయిన పురుషులు, మహిళా ఏఆర్, సివిల్ కానిస్టేబుళ్లకు పోస్టింగ్ ఇస్తూ ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సివిల్ విభాగంలో 150 మంది పురుషులు, 68 మంది మహిళా సిబ్బందితో పాటు ఏఆర్ విభాగంలోని 87 మంది పురుషులు, 39 మహిళలు మొత్తం 344 మంది సిబ్బందికి పోస్టింగ్ ఇచ్చారు. –వినాయక్‌నగర్, నవంబర్ 30

సంక్షిప్తంగా..

● **గ్రంథాలయానికి పుస్తకాల వితరణ** : డిచ్‌పల్లి, నవంబర్ 30: మండలంలోని రాజారాంనగర్ జడ్పీహెచ్ఎస్ గ్రంథాలయానికి ఏడో బెటాలియన్ కమాండెంట్ సురేశ్ పుస్తకాలను శనివారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ. విద్యార్థులందరికీ ఉపయోగపడే పుస్తకాలను అందజేసినట్లు తెలిపారు. పుస్తకాలను అందించిన కమాండెంట్‌ను ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ సన్మానించారు. అసిస్టెంట్ కమాండెంట్ శరత్‌కుమార్, ఆర్ఐ వసంత్‌రావు, ఆర్ఎస్సై నరేందర్, సందీప్‌రెడ్డి, వికాస్, రవీందర్ పాల్గొన్నారు.

● **సిబ్బందికి వీడ్కోలు:** వినాయక్‌నగర్,నవంబర్ 30: నిజామాబాద్ ఏఆర్ విభాగంలో ఆర్ఎస్ఐగా పని చేసి నవంబర్‌లో ఉద్యోగ విరమణ చేసిన కొంకటి సదానందానికి శనివారం వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ కోటేశ్వరరావు, ఏసీపీలు శ్రీనివాస్, నాగయ్య, సూపరింటెండెంట్ శంకర్, ఎస్బీఐ శ్రీశైలం,సిబ్బంది పాల్గొన్నారు.

సమాచార శాఖ టెక్నికల్ సబార్డినేట్‌కు .. కంఠేశ్వర్, నవంబర్ 30 : జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ (ఏఆర్ఈ) విభాగంలో టెక్నికల్ సబార్డినేట్‌గా విధులు నిర్వర్తించి శనివారం ఉద్యోగ విరమణ చేసిన విద్యానందానికి ఆ శాఖ అధికారులు,సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఏఆర్ఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

● **మొరంటిప్పర్‌సీజ్:** వినాయక్‌నగర్, నవంబర్ 30: జిల్లాకేంద్రంలోని న్యాల్‌కల్ చౌరస్తా నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్‌ను రెండో టౌన్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. టిప్పర్‌ను సీజ్ చేసి రాణాకు తరలించారు. అనంతరం టిప్పర్‌ను మైనింగ్ శాఖ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై యాసిర్ ఆరాఫత్ తెలిపారు.

● **ఆర్ట్స్‌కళాశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం:** ఖలీల్‌వాడి, నవంబర్ 30 : ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ సి.కాశీంను జిల్లాకు చెందిన హరిదా రచయితల సంఘం ప్రతినిధులు శనివారం సన్మానించారు. కార్యక్రమంలో హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్, డి.గోపాల్, డాక్టర్ సల్ల సత్యనారాయణ, ఎస్.గంగాధర్ పాల్గొన్నారు.

● **జిల్లాలో 17,551 మందికి నాల్గో విడుత రుణమాఫీ:** ఖలీల్‌వాడి, నవంబర్ 30: జిల్లాలో 17,551 మంది రైతులకు నాల్గో విడుత రుణమాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని వ్యవసాయ శాఖ అధికారి వాజిద్‌హుస్సేన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.155.81 కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు.

● **కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన ఆర్డీడీ:** డిచ్‌పల్లి, నవంబర్ 30 : మండలంలోని కస్తూర్బా పాఠశాలను విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి గదికి వెళ్లి వారంలో జరిగిన పాఠాలపై విద్యార్థులను ప్రశ్నించారు. మంచి మార్కులతో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు.

ఎయిడ్స్‌పై అవగాహన

ఖలీల్‌వాడి, నవంబర్ 30: నగరంలోని ప్రశాంతి న్యూరో సైకియాట్రిక్ దవాఖానలో జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం పురస్కరించుకుని అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అజ్జ శ్రీనివాస్, వైద్యులు రాజేందర్, విద్యాసాగర్‌రావు, బాపురెడ్డి, దామోదర్, శ్రీశైలం, ఆకుల విశాల్, శ్రీధర్‌రావు, దీపక్ రాథోడ్, రవితేజ, అరుణ్‌రెడ్డి, వెంకటరమణరెడ్డి, వెంకట్, ప్రదీప్ పాల్గొన్నారు.

పాఠశాలల బంద్ విజయవంతం

రుద్రూర్(వర్ని)/డిచ్‌పల్లి/ ఖలీల్‌వాడి/ చందూర్/ ఆర్మూర్ టౌన్, నవంబర్ 30: రాష్ట్రంలోని వసతి గృహాల్లో వరుస పుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో చేపట్టిన జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల బంద్ శనివారం విజయవంతమైనట్లు నాయకులు తెలిపారు. జిల్లా కేంద్రంతోపాటు రుద్రూర్, డిచ్‌పల్లి, చందూర్, ఆర్మూర్ తదితర మండలాల్లో పాఠశాలలను బంద్ చేయించారు. ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలు పట్టించుకోకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమాల్లో నాయకులు నడిపింటి కార్తీక్, జన్నారపు రాజేశ్వర్, దేవిక, కిరణ్ , విష్ణేష్, కర్క గణేశ్, రఘురాం, రాజేశ్వర్, అనిల్, దీపిక, నవీన్, సాయి, సంజయ్, నరేందర్ పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పోటీల్లో ప్రతిభ

పతకాలను చూపుతున్న రుత్విక

నవీపేట, నవంబర్ 30: ఒడిస్సా రాష్ట్రం భువనేశ్వర్‌లో నవంబర్ 28,29,30వ తేదీల్లో నిర్వహించిన ఈస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ నేషనల్ చాంపియన్ 2024–25 స్విమ్మింగ్ పోటీల్లో మండలంలోని బినోలా గ్రామానికి చెందిన మిట్టపల్లి రుత్విక సత్తా చాటింది. ఏకంగా రెండు బంగారు, మూడు వెండి పతకాలు కైవసం చేసుకున్నది. ఈ సందర్భంగా ఆమెను స్విమ్మింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉమేశ్, ఉపాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గడీల రాములు, సభ్యులు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, మత్యాల శ్రీనివాస్, రాగిణి తదితరులు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఆర్మూర్‌టౌన్, నవంబర్ 30: ఆర్మూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన అభిలేష్, ఆదిత్య రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం పూర్ణచంద్రారావు శనివారం తెలిపారు. మంచిర్యాల జిల్లాలో నేడు (ఆదివారం), రేపు (సోమవారం) నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో వారు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా వారిని హెచ్ఎంతోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రభుత్వ నర్సింగ్ కాలేజీని సందర్శించిన కలెక్టర్

విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

మాక్లూర్, నవంబర్ 30: మాక్లూర్‌లోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు శనివారం సందర్శించారు. కాలేజీలో సదుపాయాలను పరిశీలించారు. ప్రిన్సిపాల్, నర్సింగ్ విద్యార్థులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రవేశాలు పూర్తిస్థాయిలో జరిగాయా ..? బోధన సక్రమంగా కొనసాగుతున్నదా..? అని ఆరా తీశారు. కాలేజీ చుట్టూ ప్రహరీ, ప్రధాన రహదారి నుంచి కాలేజీ వరకు రోడ్డు నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈజీఎస్ కంపోనెంట్ నిధులతో రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఇతర పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్‌వెంట ఆర్డీవో రాజేంద్రకుమార్, ప్రిన్సిపాల్ శాంతి సుభాష్ తదితరులు ఉన్నారు.

ధరలు నోటీసు బోర్డుపై ప్రదర్శించాలి

వేల్పూర్, నవంబర్ 30: ఎరువుల ధరలను నోటీసు బోర్డుపై ప్రదర్శించాలని జిల్లా వ్యవసాయాధికారి వాజీద్‌హుస్సేన్ అన్నారు. మండలంలో ఆయా సొసైటీల పరిధిలో కొనసాగుతున్న ఎరువుల విక్రయ కేంద్రాలను ఆయన శనివారం సందర్శించారు. ఎరువుల విక్రయాలు పీవైఎస్ మిషన్ ద్వారా చేపట్టాలని, స్టాక్ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సిబ్బందికి సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని, దీనికోసం మండల వ్యవసాయాధికారికి ఇండెంట్లు పెట్టాలని తెలిపారు. ఆయనవెంట ఏవో శృతి, ఏఈవో సాయిరామరాజు, సొసైటీ కార్యదర్శులు, సేల్స్‌మెన్ ఉన్నారు.

ప్రభుత్వం ఐదు డిమాండ్లు వెంటనే నెరవేర్చాలి

ధర్నా చేస్తున్న ధర్మసమాజ్ పార్టీ నాయకులు

మాక్లూర్, నవంబర్30: ప్రభుత్వం తక్షణమే ఐదే డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మండల కార్యాలయాల ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు సరికెల రమేశ్ మాట్లాడుతూ.. ఉచిత నాణ్యమైన విద్య, వైద్యం, ఉపాధి, ఎకరం భూమి, 200 గజాల్లో నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని ధర్నా చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు గంగాధర్, కాన్షీరాం, సతీశ్, శ్రీకాంత్, శ్రీహరి, మహేశ్, శ్రీకాంత్, భూమేశ్, అరుణ్, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక దీపోత్సవం

రెంజల్, నవంబర్ 30: మండలంలోని కందకుర్తి గోదావరి నదిలో అహల్యాబాయి పుష్కర ఘాట్ వద్ద సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. గోదావరి మాతకు స్వర్ణ కమల లక్ష్మీమాత, అప్పల ప్రసాద్‌జీ, హరిదాస్ మహరాజ్, సీతారాం త్యాగి మహరాజ్ భక్తులతో కలిసి సామూహికంగా హారతిని ఇచ్చారు.

రోడ్డు పరిశీలన

ఆర్మూర్ టౌన్, నవంబర్ 30: పెర్కిట్ బైపాస్ వద్ద రోడ్డును ఎంవీఐ వివేకానందారెడ్డి, ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్ శనివారం పరిశీలించారు. బైపాస్ వద్ద ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగిన నేపథ్యంలో రోడ్డును పరిశీలించి, చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. రోడ్డు డిజైన్ సవరణపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని అధికారులు తెలిపారు.

గడ్డివాము దగ్ధం

నవీపేట, నవంబర్ 30: మండలంలోని లక్ష్మీఫారం తండా గ్రామానికి చెందిన లచ్చారం గడ్డివాముకు శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు నిప్పింటించారు. దీంతో రూ.20వేల వరకు ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★డిచ్‌పల్లి టు ఆర్మూర్ వెళ్లే మెయిన్ రోడ్ నుండి 50 మీటర్ల దూరంలో మార్కెట్ దగ్గర 24x76 = 202 Sq.yads. మరియు 34x27 = 102 Sq.yds. ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 9396411685, 9493984827.
NT-326605

BUSINESS OFFER

★బియ్యం, ధాన్యం, పప్పు దినుసులు కొంటాం. మాది అతి పెద్ద రైస్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్. ధాన్యం, రైస్ వ్యాపారస్తులు & ఆల్ ఫుడ్ ఐటమ్స్ అమ్మేవారు, రైస్ మిల్లర్లు, మీడియేటర్స్, ఈ బిజినెస్‌లో పెట్టుబడి పెట్టే పార్టనర్స్ డైరెక్ట్: 8008251356.
NT-339341

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాదాసీదాగా బోధన్ బల్దియా సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ తూము పద్మావతి

బోధన్, నవంబర్ 30: పట్టణంలోని బల్దియా కార్యాలయంలో శనివారం నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం సాదాసీదాగా కొనసాగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మావతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎజెండాలోని పది అంశాలను ఏకగ్రీవంగా తీర్మానించారు. 15వ ఆర్థిక సంఘాన